# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 26 జనవరి, 2025 | పేజీలు : 08


## ఓటు హక్కు విలువను తెలుసుకోవాలి: కలెక్టర్




ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: ప్రజాస్వామ్యంలో ఎంతో కీలకమైన ఓటు హక్కు విలువను ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు ఎన్నికలో తప్పనిసరి తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన 15వ ఓటరు దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఓటు అనేది ఒక వజ్రాయుధం, మన సమాజం మార్చడానికి ఇది ఒక ఆక్సిజన్ అని పేర్కొన్నారు. వివిధ పాఠశాల, కాలేజీలో నిర్వహించిన వ్యాస రచన పోటీలో విజేతలను బహుమతులు అందజేశారు. అంతకు ముందు మాస్టర్ ట్రైనర్ అయోధ్యరెడ్డి అందరితో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఎన్నికల నియమాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్డీవో సదానందం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీత, తహసీల్దార్ వెంకటెశ్, సలీం, మున్సిపల్ కమిషనర్ ఆశ్రీత్ కుమార్, డిగ్రీ కళాశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు ప్రజల చేతిలో
# వజ్రాయుధం


2 లో

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి సిపిఐ



సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో అతిథులు

ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:పేద బడుగు బలహీనవర్గాల పక్షపాతి సిపిఐ అని మహబూబాబాద్‌లో జరిగిన శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో పలువురు అతిధు లు, వక్తలు అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. నూతనంగా నిర్మించిన సాయుధ పోరాట నేత సిపిఐ మాజీ దివంగత ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించారు. వీరతెలంగాణ సాయుధ పోరాట సెప్టెంబర్17స్ఫూర్తి చిహ్నం ఆవిష్కరించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అధ్యక్షతన జరిగన బహిరంగ సభలో ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, ఎంపి పోరిక బలరాంనాయక్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథిరెడ్డి తదితరులు మాట్లాడారు.

**సమస్యలు ఎత్తిచూపే పక్షం సిపిఐ: ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్**

ఎప్పటికప్పుడు సమస్యలను ఎత్తిచూపుతూ పేదల పక్షాన ఉండే పార్టీ సిపిఐ అని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ అన్నారు. అలా సమస్యలు ఎత్తిచూపారు కాబట్టే ఆనాడు పంచవర్ష ప్రణాళిక, కూడు, గూడు, బట్ట అనే నినాదాలు కమ్యూనిస్టులతోనే వచ్చాయన్నారు. తెలంగాణ రావాలి, కావాలి అంటూ ఉద్యమంలో ముందు కొచ్చిన పార్టీ సిపిఐ అని రాంచంద్రునాయక్ అన్నారు. పేదలకు విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాలు కావాలని బడుగు బలహీన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన నేతలు కమ్యూనిస్టు నేతలేనని ఆయన అన్నారు.

**దేశ శాంతికోసం ఆలోచించేది కమ్యూనిస్టులే: ఎంపి పోరిక బలరాంనాయక్**

దేశం శాంతిగా ఉండాలని, దేశం కోసం, దేశ ప్రజల కోసం ఆలోచిందేని కమ్యూనిస్టులేనని, తరువాయి 2లో

## మేరు సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్: మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. మేరు కులస్థుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడానికి సాయపడతానన్నారు. మేరు కులస్థులకు ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల్లో న్యాయం చేస్తానని, వారు టైలర్ పనిచేసుకుంటూ కుల వృత్తిపై జీవనం సాగిస్తున్నారని నిరుపేద మేరు కులస్థులకు పెద్ద మేకర్, జుకీ కుట్టు మిషన్లను అందిస్తానని, స్కూల్ యూనిఫామ్ కుట్టే పని ప్రభుత్వ పరంగా వారికి ఇచ్చే విధంగా కృషి చేస్తానని, వరంగల్ రంగశాయిపేటలో మేరు కులస్థుల ఆధీనంలో ఉన్న స్మశాన వాటిక స్థలంలో మేరు కులస్థులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాలును రూ. 50 లక్షలతో మంజూరు చేసి భవనం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరిస్వామి, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్‌కుమార్, బోలకొండ రవితేజ, గూడూరు బాలాజీ, కర్నె రవీందర్, జిల్లా లీగల్ అడ్వయిజర్ రాయబారపు బిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమలక్ష్మి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు తాళ్ల దయాకర్, వరంగల్ పట్టణ అధ్యక్షుడు వోడపల్లి వీరన్న, వరంగల్ మండలాధ్యక్షుడు సోమ మధు, ఖిలా వరంగల్ మండలాధ్యక్షుడు పొడిశెట్టి సుధాకర్, జిల్లా నాయకులు సోమ శివుమార్, ఓడపల్లి చక్రపాణి, ఓడపల్లి గోవర్ధన్, కీర్తి రాజేంద్రప్రసాద్, గూడూరు సతీష్, సోమ అశోక్, గట్ల శ్రీనివాస్, గట్ల సతీష్, గట్ల వాసు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో
# సంకల్పయాత్ర



2 లో

జండా ఊపి ప్రారంభించిన అడిషనల్ డిసిపి ఎన్ రవి
రతన్ టాటా స్ఫూర్తిగా తీసుకోవాలని రక్తదాన శిబిరం

14 ఏళ్ల అనంతరం గృహాలు మంజూరు చేస్తున్న
# ప్రభుత్వం మాదే




శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి

ప్రజాపక్షం/నెక్కొండ:ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలను రెచ్చగొట్టినా జరిగే అభివృద్ధి చేసే పనులు ఆపలేరని, 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా ఇందిరమ్మ ఇండ్లు పక్కా గృహాలు ఇస్తున్న ఘనత మా ప్రభుత్వాని దేనిని నర్సంపేట శాసనసభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంటలో నర్సంపేట ఆర్డిఓ అధ్యక్షతన జరిగిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు రాష్ట్రంలోఇందిరమ్మ గృహాలు మంజూరు అయి నాయని అందులో దీక్షకుంట గ్రామంలో 500 ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దని ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా పార్టీలకు అతీతంగా తరువాయి 2లో

# యువత సన్మార్గంలో నడిచి ఆదర్శంగా నిలవాలి

## ఎబివిపి ఖేలో భారత్ క్రీడోత్సవాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** యువత సన్మార్గంలో నడిచి పలువురికి ఆదర్శంగా నిలవాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు అన్నారు. నర్సంపేట మండలంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో ఎబివిపి ఖేలో భారత్ క్రీడోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ దేశంలో యువత రోజు రోజుకు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసై ఎంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోతున్నారన్నారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు హిందుత్వాన్ని, భరత దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారన్నారు. భారత సంస్కృతిని ప్రపంచ దేశాలకు చెరవేసిన మొట్ట మొదటి వ్యక్తి స్వామీ వివేకానందఅని, వీరిద్దరి అడుగు జాడల్లో ప్రతినిత్యం ఎబివిపి నడుస్తుందన్నారు. ఒక అప్పటి కాలంలో దేశానికి సైనిక దళాన్ని, దేశభక్తులను, స్వాతంత్ర సమరయోధులను అందించినటువంటి పంజాబ్ రాష్ట్రం నేడు మత్తు పదార్థాలకు, వ్యసనాలకు అలవాటు పడి పంజాబ్ రాష్ట్రం నాశనం అవుతుందన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుక్దేవ్ లాంటి మహావీరులు పుట్టిన ఈ నెలలో నా దేశ యువత నేడు మత్తు పదర్థలకు అలవాటు పడి చెడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జయముకి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, వరంగల్ జిల్లా కన్వీనర్ గజ్జల దేవేందర్, ఖేలో భారత్ క్రీడోత్సవాల వరంగల్ జిల్లా ఇన్చార్జి బెల్లం కార్తీక్, నర్సంపేట నగర కార్యదర్శి రాకం రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్, కార్యకర్తలు ప్రణయ్, ప్రదీప్, కిరణ్, అభిరామ్, సాయికృష్ణ, కళాశాల పిఈటి లు వెంకట్, వెంగళ రావు, సతీష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో సంకల్పయాత్ర




**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సంకల్పయాత్ర ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ అనే నినాదంతో హనుమకొండలోని టాటా ఏఐఏ వరంగల్ బ్రాంచ్ కార్యాలయం వద్ద అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ రవి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలీస్ కమిషనర్ కార్యాలయం నుండి కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు వరకు సుమారుగా 300 మంది అడ్వైజర్స్, లీడర్స్, బ్రాంచ్ మేనేజర్‌తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇందులో టాటా ఏఐఏ తో ఉన్న జెండాలతో, టాటా లైఫ్ ఇన్సూరెన్స్ పై అవగాహన కల్పించే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ డిడిఓపి వేముల వినోద్ సార్థ్యంలో నిర్వహించగా ఈ ర్యాలీకి బ్రాంచ్ మేనేజర్ కోయాడ లక్ష్మయ్య, ట్రైనింగ్ మేనేజర్ గంధమాల ప్రవీణ్ కుమార్, మేనేజర్స్ గరిపెల్లి శ్రీనివాస్, పెంచాల అశోక్, మామిడాల అనిల్, పార్ట్నర్ నిషాత్ నజీన్ , సి బి ఏ లు, ఇంద్రాల సాంబశివరావు, తిరునహరి శోభారాణి, కదారి కళ్యాణి, ఎలగం శ్రీలత,గోపరాజు వీరేశం, ఎస్ బి ఎ లు పొదిల్ల సాయిబాబా, రాజేందర్ రక్తని, గోపు లింగారెడ్డి,అల్లుట్ల రజిత, భూపతి రవీందర్, ఎలిగేటి సునీత,రాపోలు సత్యనారాయణ, బివిలు నాని అమర్నాథ్, పానుగంటి మురళి కృష్ణ, తంగేళ్లపల్లి శివ లీల,బరుపటి సంపత్ కుమార్,కాందడి అశోక్ రెడ్డి,వెలిశాల సతీష్, తాడబోయిన విజయ్ కుమార్,గాదె మహేందర్, గుండు సుమతి, పులి లావణ్య,నల్ల గోపి,పైడకుల రమేష్ టీం లీడర్స్, అడ్వైజర్స్ పలువురు పాల్గొన్నారు. అనంతరం రతన్ టాటా స్ఫూర్తితో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు ఇ.వి శ్రీనివాస్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవి శ్రీనివాసరావు మాట్లాడుతూ టాటా ఏఐ ఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ దివంగత చైర్మెన్ రతన్ టాటా స్ఫూర్తితో సమాజ శ్రేయస్సు కోసం టాటా గ్రూప్స్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అలాగే జాతీయ ఓటర్ నమోదు దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 30 మంది రక్తదానం చేశారు. ఇందులో రెడ్ క్రాస్ సిబ్బంది డాక్టర్ టి మదన్మోహన్రావు, సురేష్, కల్పన, స్వప్న, శ్రీకాంత్, పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి సిపిఐ

(మొదటి పేజీ తరువాయి)

వారి జీవితం ఎన్నడూ ప్రజల కోసమే ఆలోచన ఉంటుందని మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ అన్నారు. సమస్యలపై ఆలోచన కమ్యూనిస్టులదైతే ఆ సమస్యల ఆచరణ పాలకులదేనని ఆయన అన్నారు. ప్రపంచ శాంతికోసంపాకులాడేదికమ్యూనిస్టులేనని అన్నారు.

**ముందుచూపు ఉన్న నేత తీగల సత్యనారాయణ: ఎ మ్మెల్యే డాక్టర్ మురళీనాయక్**

మానుకోటపై ముందుచూపు ఉన్న నాయకుడు మాజీ దివంగత ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మున్నేరు నీటిని మానుకోట ప్రజలకు అందించేందుకు మున్నేరు వాగుపై ఆనాడే ముందు చూపుతో ఫిల్టర్ బెడ్ నిర్మించారని, ఆయన ఆలోచన అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన పోరాటాలు, బుల్లెట్లు, జైలు ఏదీ ఆయన ఉద్యమాన్ని ఆపలేకపోయాయన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గుడిసెవాసులకు పట్టాలిచ్చే కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్‌తో కూడా ఈ విషయాన్ని సంప్రదించి త్వరలోనే అందరికీ పట్టాలు వస్తాయని ఆయన హామీ ఇచ్చారు. సిపిఐ స్వచ్ఛందంగా ఆనాడు ముందుకు వచ్చి మాజీ ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహాన్ని తొలగించింది కాబట్టే నేడు తిరిగి రోడ్డు విస్తరణ తర్వాత ఆ విగ్రహాన్ని పునః ప్రారంభించేందుకు కృషిచేశామని ఎమ్మెల్యే మురళీనాయక్ తెలిపారు.

**మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తాచాటుదాం: సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి**

రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ పక్షాన సత్తాచాటుదామని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో సిపిఐ అభ్యర్థులు గెలుపొందేలా కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో పేదలు నిర్మించుకున్న గుడిసెలకు పట్టాలిచ్చేందుకు సిపిఐ కృషి చేస్తుందని, త్వరలోనే పట్టాలు వస్తాయన్నా ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతున్న సిపిఐ పక్షాన ఉంటూ పార్టీ నిర్మాణానికి, బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ విజయవంతం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ విజయసారథి కృతజ్ఞతలు తెలిపారు.

# 14 ఏళ్ల అనంతరం గృహాలు మంజూరు చేస్తున్న ప్రభుత్వం మాదే

(మొదటి పేజీ తరువాయి)

అందరికీ ఆనాడు మంజూరు చేశామని, కెసిఆర్ పాలనలో ఒక్క గృహం కూడా రాష్ట్రంలో మంజూరు చేసిన దాఖలాలు లేవని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీల అమలులో ఆలస్యమైందని ఎందుచేతనంటే గత ప్రభుత్వం 6 లక్షల 50 వేల కోట్ల రూపాయలు అప్పుచేసి ఖజానా ఖాళీ చేసిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 7 వేల కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని ఇవన్నీ సర్దుబాటు చేసుకుని ప్రజల ముందుకు వచ్చి ఇచ్చిన హామీల అమలులో ఆలస్యమైందని అమలు నాలుగేళ్లలో ఆరు కాదు ఎన్ని అయినా ప్రజల కోసం ప్రభుత్వం పని చేస్తుందని ఇందుకోసం పార్టీ కార్యకర్తలు నిర్మోహ మాటంగా ప్రజల్లోకి వెళ్లి చెప్పాలనిఆయన అన్నారు. దీక్షకుంట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 767 దరఖాస్తు వచ్చాయని ఇందులో 352 ఇండ్ల స్థలాలు ఉన్న వారివి మీ అందరికీ ప్రభుత్వం మంజూరు చేస్తుందని 9 మంది దరఖాస్తుదారులు ఇళ్ల స్థలాలు లేవు ఇండ్ల కోసం దరఖాస్తు చేశారని వారికి కూడా నాలుగు సంవత్సరాలలో ఇండ్ల స్థలాలు ఇల్లు మంజూరు చేస్తుందని ఆయన అన్నారు. అలాగే ఈ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 164 మంది దరఖాస్తు చేసుకున్నారని 60 మంది నూతన రేషన్ కార్డులు, మిగతా వారు ప్రస్తుతం ఉన్న వారి రేషన్ కార్డులలో కుటుంబ సభ్యులను చేర్చడం కోసం దరఖాస్తు చేసుకున్నారని, అలాగే గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న నాడు రుణమాఫీ చేస్తే సక్రమంగా రుణాలు చెల్లించే వారికి ఏమి ప్రయోజనం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తే వారందరికీ ఉచితంగా 5000 రూపాయలు ఆనాటి ప్రభుత్వం చెల్లించిందని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తూ జీవితాలను గడుపుతున్న భూమిలేని నిరుపేదలకు మా ప్రభుత్వం నెలకు 1000 ఉచితంగా సంవత్సరానికి 12000 ఇస్తున్నదని, ఈ పథకం ఇందిరా ఆత్మీయ భరోసా ఈ పథకం కింద దీక్షకుంట గ్రామంలో 102 మంది అర్హత గలవారు ఉన్నట్లుగా సిబ్బంది గుర్తించారని, అయితే ఈ పథకానికి 2023 24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 21 రోజులు పైన పని చేసి ఉండాలనే నిబంధన ఉందని, ఇది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రైతు భరోసా కింద దీక్షకుంట గ్రామంలో ఒక వెయ్యి ఎనిమిది వందల ఇరవై తొమ్మిది ఎకరాలకు గాను 932 మంది రైతులు రైతు భరోసా పొందుతున్నారని ప్రభుత్వం గత రైతు భరోసా కన్నా అదనంగా కలిపి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు, ఇందుకోసం రైతులకు రెండు కోట్ల పది లక్షల రూపాయలు ఈ ఒక్క దీక్షకుంట గ్రామానికి ఇవ్వ నున్నదని, రైతు రుణమాఫీ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం 21 వేల కోట్లు రుణమాఫీ చేసిందని రైతుకు వ్యవసాయం భారం కాకూడదని చేదోడువాదోడుగా కొంత ఆర్థిక అవసరాలు తీరుస్తుందనే ఉద్దేశంతోనే మా ప్రభుత్వం రైతులకు వెన్నంటి ఉంటు న్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, తహసిల్దార్ వేముల రాజకుమార్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, నెక్కొండ చెన్నారావుపేట ఎస్సైలు, మహేందర్, రవి కుమార్, టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌రావుల మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలు లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ని ర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డు లు, వయోవృద్ధులైన ఓటర్లకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బివిఎల్ఒలకు ప్రశంసాపత్రా లు, మెమెంటోలు అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని ప్రజాస్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాల న్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్క రూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ప్రజాస్వామ్య భవిష్యత్తు ను నిర్ణయించే ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిష్పక్షపాతంగా ఓటు హ క్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపేందుకు జిల్లాలో అనేక ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగం పై ఆట పాటలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థాని క సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ వి, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్‌పాల్గొన్నారు.

# 4 సంక్షేమ పథకాల అమలుకు నేడు అట్టహాసంగా శ్రీకారం



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేటి నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ శాంతికుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. అనంతరం కలెక్టర్ అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో మాధురీ షా, డిప్యూటీ సీఈవో సరిత, ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది ఓటుహక్కు:కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైంది ఓటు హక్కు అని కావున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్, పంచాయితీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా ఓటును వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి సుహాసిని, ఆర్డీవో గోపిరాం, డీఈఓ‌వో వసంత, తహశిల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, అధికారులు పాల్గొన్నారు.

# శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో
# మంచి పేరు తెచ్చుకునేలా మారాలి

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ**




**ప్రజాపక్షం/ నర్సంపేట:** శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో మంచి పేరును తెచ్చుకునేలా మారాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ విబి నిర్మలా గీతాంబ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మహిళా కారాగారంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ కార్యదర్శి ఎం.సాయికుమార్ అధ్యక్షతన నర్సంపేటలోని ప్రత్యేక మహిళా కారాగారంలో ఖైదీల హక్కుల అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయ సేవాధికార సంస్థ వరంగల్ చైర్ పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ హాజరై ప్రసంగించారు. క్షణికావేశంలో తెలిసీ, తెలియక చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు కారాగారంలో తమ తప్పులను గుర్తించి, తిరిగి పునరావృతం చేయకుండా చూసుకోవాలన్నారు. ఇప్పటికైనా తమ ప్రవర్తనలో మార్పు రావాలని, శిక్షాకాలం పూర్తయ్యాక సమాజంలో మంచి పేరును తెచ్చుకునేలా మారాలని తెలిపారు. ఖైదీలకు వారి హక్కులను వివరించారు. ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయవాదిని తామే సమకూర్చి, న్యాయం జరిగేలా సహకరిస్తామన్నారు. బెయిల్ వచ్చే నేరాల క్రింద అరెస్ట్ అయిన వారు సూరిటీలను సమకూర్చుకొని బెయిల్ పొందవచ్చునని తెలిపారు. విచారణలో ఉన్న ప్రతీ ఖైదీకి తమ కేసులను సత్వరం న్యాయంగా విచారణ చేసి పరిష్కరించాలని కోరే ప్రాథమిక హక్కు ఉంది అని తెలిపారు. ఖైదీలకు సమస్యలను చెప్పుకునే హక్కు, దానికి సరియైన పరిష్కారాన్ని పొందే హక్కు కలవని తెలిపారు. ఎటువంటి సమస్యలకైనను న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని, అందుకే ప్రతీనెలా ఖైదీల హక్కులకు భంగం కలగకుండా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్‌ని సందర్శింపచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కే.ఎన్.ఎస్. లక్ష్మీ శృతి, నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుట్టపాక రవి, ఏజీపీ సంజయ్ కుమార్, జైల్ విజిట్ అడ్వకేట్ టి.సునీత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన సూరబోయిన రాంబాబు శనివారం నర్సంపేట మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు పథకాలు అమలు చేస్తున్నమంటు గ్రామ సభలు అర్భటంగా అధికారులతో ఏర్పాటు చేసి ప్రజల మధ్యన చిచ్చు పెడుతున్నారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే పథకాల అమలు చేస్తున్నమని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసేందుకు మరో మారు సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి, పార్టీ నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్త, కారుకురి శ్రీనివాస్, మాజీ సర్పంచు మోర్తాల రామారావు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పథకాల పంపిణీకి బోల్లికొండ ఎంపిక

**ప్రజాపక్షం/నెక్కొండ :** గత కొద్ది రోజులుగా తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో సర్వేలు నిర్వహించి నిజమైన అర్హత గల పేదవారిని లబ్ధిదారులను ఎంపిక చేసి గత నాలుగు రోజులుగా గ్రామసభలు నిర్వహించి గ్రామసభలలో వచ్చిన దరఖాస్తుదారుల వివరాలు తెలిపారు. జనవరి 26న ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల పంపిణీ కోసం వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో బుల్లికొండ గ్రామాన్ని ఎంపిక చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారని ఎంపిడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ గ్రామంలో 26 జనవరి రోజు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఖాతాల్లోకి ప్రభుత్వ సహాయం జమ అవుతాయని 26 జనవరి ఆదివారం అవడం వల్ల వారి ఖాతాలలో చూపెట్టకపోవచ్చు సోమవారం రోజు వారి ఖాతాలలో జమ అయిన ప్రభుత్వ ఆర్థిక సహాయం చూపెడుతుందని సమాచారం.

## భారీ పరిశ్రమ వరంగల్‌లో నెలకొల్పాలి

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, ఎన్నికల హామీలను ప్రచారం చేసుకొని ప్రజలను మభ్య పెట్టి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడానికి గ్రామ,వార్డు సభలు జరుపుతున్నారని, ఎక్కడా కూడా ఒక్క లబ్దిదారుని పేరు ప్రకటించకపోవడమే అందుకు నిదర్శనమని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ విమర్శించారు. శనివారం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వరంగల్ నగర కమిటీ సమావేశాల సందర్భంగా ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 14 నెలలు కావస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, ఇంకా ఎన్నికల ప్రచార అస్త్రాలు గానే ఉన్నాయే తప్ప ప్రజలకు మాత్రం అందని ద్రాక్ష గానే మిగిలాయని, అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయని చెప్తున్న ప్రభుత్వం, ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ జిల్లాను రాష్ట్ర రెండో రాజధానిగా గుర్తిస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం అన్యాయమన్నారు. వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక నిధులు సాధించాలని కోరారు. అజంజాహి మిల్లు తరహాలో వేలాదిమందికి ఉపాధి కల్పించే విధంగా భారీ పరిశ్రమను వరంగల్ పట్టణంలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను రెగ్యులర్ చేసి ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న రియాల్టర్లపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మాని ఎన్నికల హామీలను అమలు చేసి చిత్తశుద్ధి ప్రదర్శించాలని, లేకపోతే గత పాలకులకు ఏ విధమైన పరిస్థితి వచ్చిందో అదే గుణపాఠం ఈ ప్రభుత్వానికి తప్పదన్నారు. వివిధ తరగతుల ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలపై ఎన్నికల హామీలపై ప్రణాళికాబద్ధంగా పోరాడుతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, నగర నాయకులు ఐతం నాగేష్, పరిమళ గోవర్ధన్, రాజు, ఎగ్గేనిమల్లికార్జున్, అప్పన్నపూరి నర్సయ్య, మాలి ప్రభాకర్, రాయినేని ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండు పిడిఎస్‌యుల రాష్ట్ర కార్యవర్గాల
## విలీన సభను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** జనవరి 28న ఖమ్మంలో జరిగే రెండు పిడిఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ విలీన సభను జయప్రదం చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ ఉస్మానియా యూనివర్సిటీలో పురుడోసుకొని నేడు దేశవ్యాప్తంగా పీడిత విద్యార్థుల పక్షాన పోరాడుతుందని, 50 సంవత్సరాల సుదీర్ఘ పోరాట వారసత్వం పిడిఎస్‌యూ సొంతమన్నారు. రాజ్యం, పాలక ప్రభుత్వాలు ఎంతటి నిర్బంధం ప్రయోగించినా ఎప్పటికప్పుడు వాటికి సవాలు విసురుతూ తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉందన్నారు. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిందని, జార్జిరెడ్డి త్యాగం, జంపాల చంద్రశేఖర ప్రసాద్ అమరత్వం అమరవీరుల అంకితభావం అశేషమైన పీడిత విద్యార్థి లోకాన్ని నేటికీ కదిలిస్తూనే ఉందన్నారు. వీరి ఆశయ సాధనలో నిన్నటి వరకు విడివిడిగా కొనసాగిన రెండు పిడిఎస్‌యూ సంస్థలు నేడు ఐక్యమవ్వడాన్ని అనేకమంది ప్రగతిశీల విద్యార్థి అభిమానులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థులు హర్షిస్తున్నారు. ఈ కలయిక పటిష్టమైన విప్లవ విద్యార్థి ఉద్యమానికి తోడ్పాటునందిస్తుందని ప్రకటిస్తున్నాము. పిడిఎస్‌యూ తెలుగు నేల పైన అనేక ప్రతికూలమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ధైర్యంగా నిలబడుతూ ఢిల్లీ, పశ్చిమబెంగాల్, ఒడిస్సా, బీహార్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, అస్సాం తదితర రాష్ట్రాలకు విస్తరించి తన కార్యచరణను మొదలుపెట్టింది. దేశ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ఇదొక చారిత్రాత్మకమైన పరిణామమన్నారు. ఈ ఐక్యతను విద్యార్థులు, మేధావులు, విద్యావేత్తలు అన్ని వర్గాల ప్రజలు సాదరంగా ఆహ్వానించి జనవరి 28 ఖమ్మంలో జరిగే విలీన సభను జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ డివిజన్ నాయకులు మహేష్, క్రాంతి, అఖిల్, నాని, సందీప్, సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నాపేరు ఎందుకు చేర్చారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి

**మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రేషన్ కార్డు ధరఖాస్తుదారుల జాబితలో నాపేరు ఎందుకు చేర్చారో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని నర్సంపేట మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నేను ఏనాడు రేషన్ కార్డు కోసం ధరఖాస్తు చేయలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ,సివిల్ సప్లై డైరెక్టర్‌కు సెంట్రఫర్ గుడ్‌గవర్నెన్స్ ఐజి హైదరాబాద్‌తో పాటు వరంగల్ కలెక్టర్‌కు మేయిల్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్త, సారయ్య, నల్ల శ్రీనివాస్‌గౌడ్, క్యాతం శ్రీనివాస్, మోర్తాల రామారావు, వక్కల చంద్రమౌళి ,కారుకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం శనివారం గోపీకృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్‌లో శనివారం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ శరత్ చంద్ర చౌదరి, డివిజన్ రోటరీక్లబ్ అధ్యక్షుడు యుగేందర్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తోట వైద్యానాద్, సెక్రటరీ అకినేపల్లి రాజశేఖర్, జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు మోతె జెపాల్ రెడ్డి, దేవనూరి అంజయ్య, మోతె జెపాల్ రెడ్డి, బాదం రంజిత్, ఇరుకు కోటేశ్వర్ రావు, సైప సురేష్, సురేందర్ ,శివన్న, సురేష్, సుమన్, నామాల సత్య నారాయణ, ప్రణయ్, శ్రీరామ కిరణ్, తక్కలపెల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు

## సంవిధాన్ గౌరవ అభియాన్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** సంవిధాన్ గౌరవ అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడంతో ప్రతి భారతీయ పౌరుడికి రాజ్యాంగం గొప్పతనాన్ని తెలియజేసే కార్యక్రమని బిజెపి మండలపార్టీ అధ్యక్షుడు తనగుల అంబేద్కర్ అన్నారు. నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ఆదేశానుసారం జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సూచనలతో జనవరి 21 నుండి 25 వరకు నిర్వహించిన సంవిధాన్ గౌరవ అభియాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగుర్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం 26 నవంబర్ 2015 న తొలిసారి రాజ్యాంగ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటూ మనం రాజ్యాంగాన్ని గౌరవించుకుంటున్నామన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగం అత్యంత పవిత్రమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యువమోర్చ కన్వీనర్ జూలూరి మనీష్ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంధం రాజు గౌడ్, నాగురపల్లి ఎస్సీ కుల పెద్దమనిషి అయితా కరుణాకర్, బూత్ అధ్యక్షులు రమేష్, రమేష్, కలవచర్ల విద్యాసాగర్, మిర్యాల హిట్లర్, తనుగుల రాజు, మామిళ్ల నరేష్, ఏడూల్ సుమన్, హనుమయ్య, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ముగిసిన గ్రామసభలు

**ప్రజాపక్షం/రాయపర్తి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు శనివారం మండల వ్యాప్తంగా ముగిశాయి. మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్, జేతురాం తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీప్రియ, పానిష్ తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ కూచన ప్రకాష్, దుబ్బ తండ గ్రామం లో బాలదాస్, వాంకుడోత్ తండా గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ శృతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేసేటట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాకేష్, పూర్ణ చందర్, కార్తీక్, పవన్ సాగర్, అభిలాష్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు దేదావత్ గోపాల్, దేదావత్ రామా నాయక్, చందర్, మోహన్ కవిత, రజిత తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండల కేంద్రానికి చెందిన గుర్ర పు సతీష్ తల్లి గర్రపు పుశమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 25కేజీల బియ్యం, రూ.1వేయి నగదును పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సం ఘం జిల్లా నాయకులు చిట్టిమల్ల కృష్ణమూర్తి, మండల అధ్యక్షులు అంచూరి యుగంధర్, ప్రధాన కార్యదర్శి దాం శెట్టి సోమేశ్వర్, కోశాధికారి ఇమ్మడి అశోక్, గ్రామశాఖ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు సంతోష్, సుధీర్, సలహాసంఘం సభ్యులు పాలకుర్తి రాజయ్య పాల్గొన్నారు.

## ఓటుపై అవగాహన పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/టేకుమట్ల:** 18 ఏళ్ల నుండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఓటు రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని ఓటుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత అన్నారు. మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఓటు ప్రాధాన్యతపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ప్రధాన రోడ్డు పై ర్యాలీ తీస్తూ నినాదాలు ఇచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో ఓటర్ ప్రతిజ్ఞ చేసి ఓటు విలువ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత ముందుకు వచ్చి ఓటు నమోదు చేసుకోవాలని అలాగే వినియోగించుకోవాలని దేశాభివృద్ధిలో యువత పాత్ర ఎంతో అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఆదివారం జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడకల్ని ఘనంగా నిర్వయించనున్నామని ఉదయం 8.15 గంటకు జిల్లా కలెక్టరేట్‌లో జాతీయ జెండా విష్కరణ ఉంటుందన్నారు. అనంతరం పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరణ, ఉదయం 9 గంటలకు ధర్మకంచె మినీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బాగంగా 9 గంటలకు జెండావిష్కరణ, 9.10 నుండి 9.15 గంటల వరకు గౌరవ వందనం స్వీకరణ పోలీస్ శాఖ పరేడ్, 9.25 నుంఇ 9.40 వరకు ముఖ్యఅతిథి ప్రసంగం ఉంటుందనానరు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు, స్టాల్స్ పరిశీలన ఉంటుందన్నారు.

# పోలీసులకు ట్రాఫిక్ రూల్స్ అమలయ్యేనా..?

-రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూనే.. ఉల్లంఘన

-రూల్స్ బ్రేక్.. దర్జాగా పెట్రోలింగ్ విధుల్లో హుస్నాబాద్ పోలీస్..



**ప్రజాపక్షం/అక్కన్నపేట/హుస్నాబాద్:** ప్రతీ యేటా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఒక వైపు ట్రాఫిక్,సివిల్ పోలీసు యంత్రాంగంతో పాటు రోడ్డు రవాణా శాఖాధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు భద్రతపై వాహనదారులకు,ప్రయాణికులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తుంటారు.కానీ రోడ్డు భద్రతపై తమకు పట్టంపులేనట్లు,ట్రాఫిక్ రూల్స్ తమ పోలీసు శాఖకు వర్తించవన్నట్లు వ్యవహరిస్తున్నారు కొంతమంది పోలీసు కానిస్టేబుళ్ళు.నిత్యం ఆ పోలీసులే కాపుకాసి మరీ..ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన ద్విచక్ర వాహనదారులను పట్టుకొని కేసులు పెడుతున్నారు.మరీ ఆ పోలీసులకు కూడా ట్రాఫిక్ రూల్స్ వుంటాయి కదా..వాటిని అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలుంటాయి. ఐనప్పటికీ శాఖా సిబ్బందిలో అవగాహన లేమితో మార్పు లేనప్పటికి రోడ్డు ప్రమాదాల్లో గాయాలపాలవ్వుతూ మృత్యువాత పడుతున్నారు. వారిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలుంటాయి కదా..రోడ్డు భద్రత నియమాలు పాటించకుంటే జరిగే ప్రమాద తీవ్రతకు భాద్యులెవరూ..ఆ పోలీసులను హెచ్చరించేదెవరూ..? వారిని గాడిలో పెట్టేదెవరూ అని వాహనదారులు వాపోతున్నారు. కాగా శనివారం సాయంత్రం హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని పందిల్ల రహదారిలో పెంట్రోలింగ్ విధుల్లో వున్న ఓ పోలీసు కానిస్టేబుల్ హెల్మెట్ ధరించక ద్విచక్రవాహనం నడుపుతూనే తమ సెల్‌ఫోన్‌తో సంభాషిస్తున్న తీరును గమనించిన ప్రజాపక్షం రిపోర్టర్ నారదాసు ఈశ్వర్ తమ కెమరాలో క్లిక్ మనిపించారు.ఈ అజాగ్రత్తలో తమకు ఏమైనా ప్రమాదం సంభవిస్తే వారి కుటుంబాలకు ఎవరు బాసటగా నిలుస్తారనే ఆందోళన నెలకొంది. ఇదే పోలీసులు ట్రాఫిక్ రూల్స్‌ని బ్రేక్ చేసే వారిపై భారీ జరిమాన విధిస్తున్న తీరు విధితమే..కాగా పోలీసులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకున్న వారే లేరనే ధీమాతో విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించక,నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా విధులు నిర్వర్తిస్తున్న కొంతమంది పోలీసులపై సిద్దిపేట పోలీస్ ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి మరీ...

# నేడు మండల కేంద్రంలో పథకాల ప్రారంభం



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** నేడు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ రైతు భరోసా పథకాలు మధ్యహ్నాం ఒంటిగంటకు ప్రారంభించనున్నట్లు ఎంపిడివో వీరేశం తెలిపారు. భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పథకాల అమలు ఏర్పాట్లపై పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. నేడు ప్రారంభ వేడుకలకు ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపిడిఒ, రేషన్ కార్డులకు తహసీల్దార్, రైతు భరోసా డిప్యూటీ తహసీల్ధార్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎపివో అధికారుల బృందం పర్యవేక్షించనున్నారు. కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం వినిపించిన పథకాలు ప్రారంభిస్తారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తున్నారు. మూడు ప్రాధాన్యతలుగా విభజించి లబ్ధిదారుల ఎంపికలు చేస్తున్నారు. 1.ఖాళీ స్థలం ఉన్నవారు, 2.స్థలం లేనివారు, 3.ఆర్‌సిసి అద్దె ఇంట్లో ఉంటున్నవారిలో అర్హులను గుర్తించి మొదటి ప్రాధాన్యతలోకి మార్పులు చేస్తున్నారు. పథకాలు ప్రారంభిస్తున్న భీమదేవరపల్లి గ్రామంలో సాయంత్రం వరకు రీఎంక్వరీ చేసి జాబితా ప్రాధాన్యతల్లో మార్పులు చేసారు. ప్రారంభ వేడుకలో లబ్ధిదారులందరూ హజరైయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

# యువత చదువుతోపాటు క్రీడలలో రాణించాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** యువత చదువుతోపాటు క్రీడలలో రాణించి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని రామరాయిని బంగ్లా గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ బక్క యాదగిరి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డేను పురస్కరించుకుని మండల స్థాయి కబడ్డి పోటీలు ఏర్పాటుచేయగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ముఖ్య అతిథిగా పాల్గొని కబడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక ధృఢత్వానికి దోహదపడుతాయన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు అనేవి సహజమని వాటిని క్రీడాకారులు సీరియస్‌గా భావించకూడదని ఆయన తెలియజేశారు. క్రీడల వల్ల యువతకు జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను తట్టుకునే మానసిక స్థైర్యం ఏర్పడుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ దూదిమెట్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, మినుముల వెంకట్‌రెడ్డి, నామాల బుచ్చయ్య, నాయకులు చెంచు రమేష్, గడ్డమీద కిరణ్, వడ్లకొండ శివప్రసాద్, మెరుగు కరుణాకర్, భరత్, సుధాకర్, మెరుగు హరీష్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు స్పోర్ట్స్‌డ్రెసెలు అందజేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఉప్పుగల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు హన్మకొండకు చెందిన నాగోతు బాలస్వామి, అల్బినమ్మ దంపతులు రూ.30వేల విలువగల స్పోర్ట్స్‌డ్రెసెస్‌ను జిల్లా కమ్యూనిటీ మొబైలైజింగ్ ఆఫీసర్ బి నర్సింగరావు, జిల్లా అకాడమిక్ ఆఫీసర్ శ్రీనివాస్, జిల్లా చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌసియా బేగంల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా కమ్యూనిటీ నోబెలైజింగ్ ఆఫీసర్ నర్సింగరావు మాట్లాడుతూ బాలస్వామి, అల్బిన మ్మ దంపతులకు అభినందనలు తెలిపారు.



## కార్యదర్శిని బెదిరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని వాంక్ డోత్ తండ పంచాయతీ కార్యదర్శి విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి అభిలాష్ ను చరవాణి ద్వారా దూషిస్తూ బండ బూతులు తిడుతూ చంపుతానని బెదిరించిన అదే తండాకు చెందిన వాంకుడోత్ రవీందర్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరుతూ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు అభిలాష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేడు తండాలో ప్రజా పాలన పథకాలలో ఇందిరమ్మ ఇల్లు రాలేదనే కక్షతో రవీందర్ తనను చంపుతానని ఎకరం అమ్మి అయినా అంతుచూస్తానని బెదిరింపులకు పాల్పడి, నానా బండ బూతులు తిట్టిన వ్యక్తి వాంకుదోత్ రవీందర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని ఆయన ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నర్సయ్య, మహేందర్, వినోద్ కుమార్, శాంతిరాజ్, రాకేష్, విజేందర్, పూర్ణచందర్, తిరుపతి, రాజు, అంబేద్కర్, సోమరాజు, రాజు, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రాయపర్తి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో కలిసి అధికారులు ర్యాలీ నిర్వహించి ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓటు హక్కు పైన, ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలు, విద్యార్థులు అవగాహనా కలిగి ఉండాలని అన్నారు. ఓటర్లు తమ ప్రాథమిక హక్కు అయినా ఓటును నిజాయితీగా వేయాలని సూచించారు. అనంతరం ఉత్తమ బిఎల్‌ఓగా ఎన్నికైన ఉపేందర్, బి.స్వప్నవీణ ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, కిరణ్ కుమారి, సీనియర్ సహాయకులు, కె.చంద్రమోహన్, సంధ్య రాణి, వీరస్వామి, రామచంద్రయ్య, విజయరాణి, కృష్ణవేణి, కవిత, చంద్రకళ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల అధికారులు, విద్యార్థులతో కలిసి శనివారం బుల్లెట్ కన్నా బ్యాలెట్ గొప్పదని నినాదాలు చేస్తూ హై స్కూల్ ప్రాంగణం నుండి హనుమాన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అధికారులు, విద్యార్థులు ఓటు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు చాలా విలువైనదని, భవిష్యత్తు తరాలకు మనం ఓటు హక్కు గురించి తెలియజేయాల్సింది ఎంతో ఉందని, ఓటును అమ్ముకోవడం వల్ల మన భవిష్యత్తును మనమే నాశనం చేసుకుంటున్నామని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, ఎంఈఓ వెంకటేశ్వర్లు ఆర్ఐ కుమారస్వామి, ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కాఫడ్ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రశంసా పత్రాలు అందజేత

ప్రజాపక్షం/వాజేడు : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం లోని వాజేడు మండలం నుండి బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును శనివారం తహసిల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ చీఫ్ ఎలక్షన్ ఆఫీస్ నుంచి వచ్చినటువంటి ప్రశంసా పత్రాలను వాజేడు మండలం బెస్ట్ ఎలక్షన్స్ బూత్ లెవెల్‌లో పనిచేసిన కావిరి రామచంద్ర మూర్తి, కే.దేవ కుమారి, బెస్ట్ ఎలక్షన్స్ సుపీరియర్‌గా కుందమల్ల నాగరాజు లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిటి, ఆర్ఐ కుమారస్వామి, సిబ్బంది ఉన్నారు.

## ఓటు ఎంతో విలువైంది



ప్రజాపక్షం/నెక్కొండ: ప్రజాస్వామ్య దేశమైన మన భారతదేశంలో ఓటు ఎంతో విలువైందని తహసిల్దార్ వేముల రాజ్ కుమార్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మానవహారం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేపించారు. ఓటు ఎంతో విలువైనది ఎట్టి పరిస్థితుల్లో నోటుకు ఓటు అమ్ము కోకూడదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ పాలకొండ రవి, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్, నెక్కొండ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రంగారావు, తహసిల్దార్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కర్నేకంటి రాజేష్, రికార్డు అసిస్టెంట్ ఒగ్గుల సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పర్యాటక దినోత్సవం

ప్రజాపక్షం/వెంకటాపూర్ : జాతీయ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప దేవాలయం దగ్గర శనివారం సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, టూర్స్ సంస్థ ఆధ్వర్యంలో హెరిటేజ్ బాక్స్ నిర్వహించడం జరిగింది. హెరిటేజ్ వాకులో స్థానిక ప్రజలు దేవాలయానికి వచ్చిన టూరిస్టులు దోర్నకల్ నుండి వచ్చిన బ్రిలియంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది సేవా టూరిజం వాలంటీర్స్ టూర్స్ సంస్థ వాలంటీర్స్ హెరిటేజ్ వాకులో పాల్గొన్నారు. కాకతీయుల చరిత్ర, పర్యాటక దినోత్సవ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, కేంద్రపురావస్తు శాఖ ఇన్చార్జి కుమారస్వామి, సిబ్బంది పర్యటక గైడ్స్ తడబోయిన వెంకటేష్, విజయ్ టూర్స్ సంస్థ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.




# రిపబ్లిక్ డే వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని డా॥ బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి ప్రశంషా పత్రాలు అందచేయుట తరువాత ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉదయం 8:30 గంటలకు క్రీడా మైదానానికి చేరుకోవాలని ఆయన సూచించారు. మినిట్ టూ మినిట్ కార్యక్రమం సజావుగా జరిగేలా అనౌన్స్ మెంట్ చేయాలని చెప్పారు. అతిథులకు ఏర్పాటు చేయు సీటింగ్ లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# రైతు భరోసా, బోనస్‌లో ప్రభుత్వం విఫలం



ప్రజాపక్షం/ధర్మసాగర్: రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సన్నరకం వడ్లకు బోనస్, రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలం అని బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ డాక్టర్ రాజయ్య అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములో బిఆర్ఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో శనివారం రైతులకు మద్దతుగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్టేషన్ ఘనపూర్ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఏ డాక్టర్ రాజయ్య విచ్చేసి మాట్లాడుతూ.. రైతులకు రుణ మాఫీ, చేస్తామని రైతులకు రైతు భారోసా 15000అందిస్తామాని ఎన్నికల్లో గెలించి అమలు చేయాటంలో పూర్తి విఫలం చెందాన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను ప్రశ్నించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని వారి కేసులకు భయపడేది లేదని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్తను కాపాడుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో బిఆర్ఎస్ నాయకులు కర్రసోమిరెడ్డి, యండి.లాల్‌మహ్మద్, జుబేదా,లక్ష్మి , బెర మధుకర్,యుత్‌నాయకులు మాచర్ల సుదర్శన్,మాజి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



ప్రజాపక్షం/ఆత్మకూరు : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో పరకాలలో ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. రమేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ పరిపాలన చేసి డబుల్ బెడ్ రూములు ఏ ఒక్కరికి ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వబోతున్నామని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భూ కబ్జాలు చేసి, రాబందుల్లాగా ప్రభుత్వ ఖజానా కొల్లగొట్టారని తెలిపారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసి ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, మా ప్రభుత్వం ఇప్పుడు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా నాయకులు రవీందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, మత్స్య శాఖ చైర్మన్ గుండెబోయిన బిక్షపతి, సొసైటీ డైరెక్టర్లు రేవూరి జయపాల్ రెడ్డి,బూర రాజేందర్,వి.వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, మార్కెట్ డైరెక్టర్ కాడబోయిన రమేష్, కుమారస్వామి, అయోధ్య కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## చాకరిమెట్లలో భక్తుల ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండల శివారులోని శ్రీసహకార ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ ఆంజనేయశర్మ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మాజీ ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు సత్యనారాయణస్వామి వ్రత మండపంలో సత్యనారాయణ వ్రతాలు ఆచరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు దేవదత్తుశర్మ, దేవీశర్మ, సీతఊ రామకృష్ణ, భక్తులు ఉన్నారు.

## కాళేశ్వరం ఆలయంలో చిత్రీకరణ ఘటనలో

# ఓ నాయకుని ప్రధాన పాత్ర..?

ప్రజాపక్షం/కాళేశ్వరం : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం గర్భాలయంలో ఇటీవల వీడియో చిత్రీకరణ అనేక మలుపులు తిరిగి చివరికి రాజకీయంగా పులుముకోవడం ఆసక్తిగా మారింది. గర్భాలయంలో వీడియో చిత్రీకరణ విషయంలో ఓ స్థానిక రాజకీయ నాయకుడు ప్రధాన పాత్ర పోషించినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గర్భగుడిలో వీడియో చిత్రీకర ణ ఘటనలో ఆ సమయంలో విధులు నిర్వహిస్తున్న రామకృష్ణ అనే అర్చకుడికి ఆలయ అధికారులు ఇదివరకే నోటీ సు జారీ చేయగా, ఈ ఘటనపై ఓ చానల్ కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆలయ ఈఓ మారుతి మాత్రం ఇందులో స్థానిక రాజకీయ నాయకుల ప్రస్తావన పేర్కొంటూ వారి తగాదాలే కారణంగా చూపి సుధీర్ఘ వివరణ ఇవ్వడం స్థానిక రాజకీయ నాయకుల్లో పెద్ద దుమారం రేపింది.ఈ పరిమాణంపై రాజకీయంగా తన పేరును ప్రస్తావించిన ఆలయ ఈఓ తీరుపై మండిపడ్డ అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు ఆలయ ఈఓపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఇదిలా ఉండగా ఆలయంలో ఓ నాయకుని ప్రమేయం మేరకే చిత్రీకరణ జరిగినట్లు అంతర్గతంగా ఆల య వర్గాలకు తెలిసినప్పటికీ ఆలయంలో జరిగిన సంఘటనపై ఆలయ వర్గాలు ఆయనపై చర్యలకు పూనుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఆలయ వర్గాలు ప్రమేయం లేకుండానే స్థానికుడైన ఓ రాజకీయ నాయకుని ప్రోద్బలంతో గర్భాలయంలో వీడియో చిత్రీకరణ జరిగినట్లు వెలుగు చూడటంతో ఆలయ అధికారులు మల్లాగుల్లాలు పడుతున్నట్లు సమాచారం. ఈ పరిమాణంలో ఎవరి పాత్ర ఎంత అనేది పోలీసులు రంగంలోకి దిగి తేనే ఈ విషయంలో చిక్కుముడి వీడనుందని స్థానికులు నుండి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## గీత పనివారల సంఘం క్యాలండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/ వరంగల్ : గీత పనివారల సంఘం క్యాలండర్ ను సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి బెంగల సమ్మయ్య శనివారం కత్రియాల గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ ప్రముఖ స్వాతం త్ర్య సమర యోధుడు, గీత ఉద్యమ పితామహుడు బొమ్మగాని ధర్మ భిక్షం చేసిన పోరాటాల ఫలితంగా టిఆఫ్‌టిలు, సహకార సంఘాలు, పెన్షన్, ఎక్స్‌గ్రేషియో వంటి సౌకర్యాలను సాధించుకున్నామన్నారు. నేడు గీత పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గీత సహకార సంఘాలకు వనల పెంపకానికి 10 ఎకరాలు భూమి ఇవ్వాలని, గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బొమ్మగాని ధర్మభిక్షం కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండుపై ఏర్పాటు చేయాలి ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గీత పని వారల సంఘ నాయకులు బండారు కుమార్, బెంగల ఎల్లాగౌడ్‌చ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

ప్రజాపక్షం/హనుమకొండ : తెలంగాణా ప్రజలను మభ్యపెట్టి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసింది అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ, వార్డ్ సభల పేరిట, దరఖాస్తుల పేరిట, సర్వేల పేరిట కాలయాపన చేస్తోందని, గాలిలో గెలిచిన వారు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, హామీలు నెరవేర్చమని అడిగితే కట్టేసి కొడుతాము అని బెదిరింపులకు దిగుతున్నారని, 4,5 నెలల్లో జరబోయే స్థానిక ఎన్నికల్లో ఎవర్ని ఎవరు కొడతారో చూద్దాం అని అన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ఉపయోగపడుతుందని, అర్హత కలిగిన అందరు ఓటరుగా నమోదుచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి నర్సయ్య, ఎస్ఐ పవన్ కుమార్, లింగారెడ్డి, ఆర్ఐ రాకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లోనే బస్సులు నిలపాలి

ప్రజాపక్షం/పాలకుర్తి: ప్రయాణికులకు అందుబాటులో ఉండేవిధంగా బస్సులన్నీ బస్టాండ్‌లోనే నిలపాలని ఎస్ఐ డి పవన్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని బస్టాండ్‌ను ఆయన సందర్శించి కంట్రోలర్‌కు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్మకొండ, జనగామ, తొర్రూర్, సూర్యపేట రూట్‌ల నుంచి వచ్చే బస్సులు ఎట్టి పరిస్థితులలోను రాజీవ్‌చౌరస్తాలో ఆపకూడదని బస్టాండ్‌లోనే ప్రయాణికులను దించాలని, బస్టాండ్‌లోనే బస్సులలో ప్రయాణికులను ఎక్కించుకోవాలని, కంట్రోలర్‌కు, డ్రైవర్లకు సూచించారు. అదేవిధంగా ఆటోడ్రైవర్లు కూడా రాజీవ్‌చౌరస్తాలో ఆటోలను నిలపకూడదని బస్టాండ్ వెనుక ప్రాంతంలో నిలపాలన్నారు. నిబంధనలు అతిక్రమించి రాజీవ్‌చౌరస్తాలో ఆటోలను నిలిపితే ఫైన్లు విధించడం జరుగుతుందన్నారు.

## రఘునాథపల్లిలో పట్టపగలే చోరీ

ప్రజాపక్షం/రఘునాథపల్లి: పట్టపగలే ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడిన సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని బూర్జు మాత చర్చి పక్కన ఉన్న మేకల సోమిరెడ్డి ఇంటి తాళం పగులగొట్టి దుండగులు ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న రూ.30వేల నగదుతోపాటు బంగారు ఆభరణాలు దొంగిలించారు. మేకల సోమిరెడ్డి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనులకు వెళ్లారు. ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని దుండగులు గడ్డపారతో ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో దూరి చోరీకి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి నరేష్ తెలిపారు.

# బెక్కల్ రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట:** ధూల్మిట్ట మండలం బెక్కల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం దేవాదయశాఖ సిద్దిపేట డివిజన్ పర్యవేక్షకులు పి.విజయలక్ష్మి, ఆలయ ఈవో విశ్వనాథ శర్మ ఆలయ చైర్మన్ సిఎచ్.మల్లేశం ఆధ్వర్యంలో దేవాలయ హుండిలను తెరచి లెక్కించారు. 313 రోజులు హుండి ఆదాయం నోట్ల, నాణల రూపంలో మొత్తం 1,50,418 రూపాయల ఆదాయం వచ్చినట్లు, అలాగే కొబ్బరికాయ వేలముద్వార 36,500 వేల రూపాయలు, ప్రసాదాల వేలం ద్వార 4732 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో విశ్వనాథ శర్మ, దేవా



దయశాఖ డివిజన్ పర్యవేక్షకులు పి.విజయలక్ష్మి, ఆలయ చైర్మన్ సిఎచ్.మల్లేశంలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటుగా, ప్రస్తుత సిద్దిపేట జిల్లాలో అతిపురాతనమైన ఆలయాల్లో ఒకటిగా పేరుగాంచిన బెకల్ గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధిలో మాత్రం ఇప్పటికి వెనుకంజలోనే ఉందని, కాకతీయులనాటి అద్భుత కట్టడాలు ప్రశాంత వాతవరణంలో ఉన్న ఈ ఆలయం అభివృద్ది కోసం స్థానిక నాయకులతో పాటుగా పాలకులు చొరవ చూపాలని, గ్రామ ప్రముఖులు, ఆలయ చైర్మన్ సిఎచ్.మల్లేశం కోరారు. వచ్చే నెల నుండి శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానునట్లు, శివరాత్రి వరకు జాతర జరగనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. డైరక్టర్లు, ఆలయ ప్రధాన అర్చకులు, గ్రామస్తులు తదితరులు పాల్గోంనారు.

## నేటి నుంచి సిఎం కప్ క్రికెట్ పోటీలు

**ప్రజాపక్షం/నర్సాపూర్:**నర్సాపూర్ పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం నుంచి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. క్రీడా పోటీల సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వారు పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ క్రీడా పోటీలు పది రోజులపాటు జరుగునున్నాయన్నారు. మొదటి రోజు ప్రారంభానికి నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి వస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో మొదటి బహుమతి లక్ష 9 వందల తొమ్మిది రూపాయలు రెండో బహుమతి 50 వేల 9 వందల తొమ్మిది రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు రిజ్వాన్ శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ ఆదరణ చూసి ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్

**ప్రజాపక్షం/టేకుమట్ల:** టేకుమట్లలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల పాలన చేతగానితనం తో పేదల సంక్షేమాన్ని విస్మరించడం వల్లే నేడు గ్రామాల్లో అన్ని సమస్యలకు కారణమని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఎలాంటి అవకతవకలకు అవకాశం కల్పించకుండా నిజమైన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని, ఇందులో ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవని ఎవరు అనవసరంగా ఆందోళనలు చెందవద్దని ప్రజలను కోరారు. గ్రామ సభల వద్ద ప్రజలను రెచ్చగొడుతున్న బిఆర్ఎస్ నాయకులు ఈ 10 సంవత్సరాలు పేద ప్రజలకు ఎందుకు ఇల్లు కట్టించలేదో, రేషన్ కార్డు లు మంజూరు చేయలేదో, భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం ఎందుకు చేయలేదో ఆత్మ విమర్శన చేసుకోవాలన్నారు. మీకు నిజంగా ప్రజల మీద ప్రేమ ఉంటే ఈ 10 సంవత్సరాలు ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ఇప్పుడు ఏదో మీరు రాజకీయలబ్దికోసం రెచ్చగొడితే ఎవరు నమ్మరని అన్నారు. సంక్షేమ పథకాల ఎంపిక అనేది పూర్తిగా ప్రజాక్షేత్రంలో నిజమైన లబ్ధిదారులకే అందించాలనే ఉద్దేశంతో కొంత ఆలస్యం అవుతుందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, జిల్లా వివర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు అడేపు సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్, ఎడ్ల రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఐలయ్య, మండల నాయకులు కోయ్యల చిరంజీవి, వంగ నరేష్,మంద రవి, ఎంబడి రాయమల్లు, బొల్లి పైడి, ఎండీ ఫరూక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ‘మాజీ మంత్రికుమారునికి రక్షణ కరువు’

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో కొందరు వ్యక్తులు దర్జాగా తన భూమిని అక్రమంగా కబ్జాచేశారని, ఇదేమని అడిగితే తన భార్యపై దాడి చేశారని మాజీమంత్రి నిమ్మరాజీరెడ్డి తనయుడు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేసంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ... సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 8/1లో 7 ఎకురాల 31 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మేక సంతోష్ రాజకీయ నాయకుల అండతో దర్జాగా తమ భూమిని కబ్జా చేవారని తెలిపారు. దీనిపై తనకు న్యాయం చేయాలని పై అధికారులను, ప్రజా ప్రతినిధులను మీడియా ద్వార కోరుతున్నట్లు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాపక్షం/కొల్చారం:**కొల్చారం మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, అధికారులు ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత గురించి నినాదాలు చేస్తూ బస్టాండ్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు తదనంతరం స్థానిక గ్రామపంచాయతీ దగ్గర మానహారముగా నిలుచొని ఓటు హక్కు గురించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ గఫర్ మాట్లాడుతూ భారతదేశంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు హక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతముగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజాస్వామ్య భారతదేశ అని పటిష్ట పరచాలని అన్నారు. ఎంఈఓ సత్యనారాయణ, డిప్యూటీ ఎమ్మార్వో నాగవర్ధన్, ఏఎస్ఐ వాణి, ఆర్ఐ ప్రభాకర్, శేఖర్ సాయిపాల్గొన్నారు.

## ధూల్మిట్టలో ఆకట్టుకున్న మాక్ పోలింగ్

**ప్రజాపక్షం/మద్దూరు:** ప్రజాస్వామ్య దేశంలో ప్రజల శ్రేయస్సు కోసం చట్టాల రూపకల్పన అమలులో ప్రభుత్వ ఏర్పాటు కీలకమైనది, ఇందుకు భారతరాజ్యాంగం ప్రజలకు అందించిన వజ్రాయుధం ఓటుహక్కు. దీనిపై విద్యార్థి దశ నుండే అవగహాణ కల్పించడానికి పాఠశాలలో మాక్ పోలింగ్‌ను నిర్వహించినట్లు, ధూల్మిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్‌రెడ్డి అన్నారు. ధూల్మిట్ట మండల కేద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్‌రెడ్డి అధ్యక్షతన జాతీయ ఓటర్ దినోత్సవంను పురష్కరించుకొని పాఠశాలలోని విద్యార్థులతో (మాక్ పోలింగ్) నమూనా పోలింగ్ నిర్వహించారు. పాఠశాలలో మొదటి సారిగా విద్యార్థులు నిర్వహించిన మాక్ పోలింగ్ ఆకట్టుకుంది. పోలింగ్ ఏర్పట్ల నుండి ఓటింగ్ విధానం వరకు, అందులో పాల్గోనే అధికారులు, అభ్యర్థులు, ఓటర్లు ప్రవేశపెట్టే విధానం వరకు వాటిపై విద్యార్థులు చక్కని ప్రతిభను కనబరిచారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గోంనారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రజాసామ్యాన్ని పరిరక్షించటానికి, దేశాన్ని బలోపేతం చేయటానికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గోన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిసలు కావద్దు

**ప్రజాపక్షం/కాజీపేట :** దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, యువత మత్తుకు బానిసలు కాకూడదని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి పిలుపునిచ్చారు.నెహ్రూ యువ కేంద్రం, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో మాథెమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో మత్తు మరియు మాదకద్రవ్యాల నియంత్రణ పై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా యువత పని చేయాలని, మాదక ద్రవ్యాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనీ సూచనలు చేశారు. ఆంటీ నార్కోటిక్స్ డిఎస్పి సైదులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ , హాస్టల్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్.పి. రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, న్యాయవాది బానోతు మహేందర్, ఎక్స్ ఎన్ వై కే వాలంటీర్స్ వెల్దండీ సురేష్ , గాలి బిక్షపతి లు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సాకరంతోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతినెల నిర్వహిస్తున్న పేరెంట్ టీచర్స్ (పిటిఎం) సమావేశం ధూల్మిట్ట మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలల్లో వేరువేరుగాలోలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి, ప్రైమరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. రేఖల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండులతో పాటుగా ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకం అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖ్యోద్దేశం 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, మరెక్కడా లేనంత మంది ఓటర్లు మన దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయంటే ఓటర్లే అందుకు కారణమని అన్నారు. .ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డాక్టర్ నారాయణ, రా థోడ్ రమేష్, డీటీవో శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితోనే మున్సిపాలిటీ అభివృద్ధి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**గత ఐదు సంవత్సరాలు సమిష్టిగా పార్టీలకతీతంగా మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పని చేస్తేనే పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని భూపాలపల్లి మున్సిపల్ చైర్పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. శనివారం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చివరి జనరల్ బాడీ సమావేశం మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ చివరి సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి లు మాట్లాడుతూ పార్టీలకతీతంగా కౌన్సిలర్లు అందరు అంకిత భావంతో పనిచేస్తేనే భూపాలపల్లి పట్టణం అభివృద్ధి చెందిందని అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలు అనేక ఇరుకులు ఇబ్బందులు అనుభూతులు ఎన్నో ఉన్నాయని అందులో కరోనా లాంటి మహమ్మారి బారినపడి ప్రపంచమంతా అతలాకుతలం అవుతున్న సందర్భంలో కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు జీవితంలో మరువలేవని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, టిపిఓ సునీల్, మున్సిపల్ సిబ్బంది 30 వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## సుందరీకరణలో అంతా అవినీతే

**ప్రజాపక్షం/ హుస్నాబాద్** :హుస్నాబాద్ పట్టణంలో గాంధీచౌరస్తా, మార్కెట్‌చౌరస్తాలో చేసిన సుందరికరణ లో అంత అ వినీతి జరిగిందని వెంటనే ఆ మరమత్తులపై విచారణ జరిపించాలని బిఅర్ ఎస్ పార్టీ అధికారప్రతినిధి ఐలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం అయన హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో ఏర్పాటు చేసే నాలుగు చౌరస్తాల్లో సుందరికరణ కోసం 2 కోట్లు మంత్రి కేటాయింయగా అందులో గాంధీ సర్కిల్ చౌరస్తాలో అలాగా మార్కెట్ లో ఏర్పాటు చేసిన సుందరికణ పనుల్లో ఏలాంటి నాణ్యత లేదని ఆరోపించారు. సర్కిల్‌కు 50 లక్షలు ఖర్చ చేసినట్లు లెక్కలు చూపుతున్నారని కంట్రాక్టర్‌ను బెదిరించి అదరబాదరగా పనులు చేసి చేతులు దులుపున్నారని ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి దుర్వినియోగం అయినటు వంటి ప్రజా ధనంను రికవరి చేయాలని అయన డిమాండ్ చేశారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞచేసున్న అధికారులు

**ప్రజాపక్షం/రేగోడ్:**జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రేగోడులో శనివారం ర్యాలీ తీశారు ఓటర్ దినోత్సవం సందర్భవం రేగోడులో ఉన్నత పాఠశాలలో తాసిల్దార్ నరేష్ వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ర్యాలీగా గాంధీ చౌక్ వరకు వెళ్లి మానవరం గా వాద్యార్థులు అదాకారులు ప్రతిజ్ఞచేసున్న ప్రతిఒక్కరు ఓటు హక్కును సద్వియోగం చేసుకోవాల ని ప్రతిజ్ఞ చేశారు ఎస్సై పోచయ్య ఎం ఈఓ గురునాథ్‌హెచ్ సుశీలఆర్ఐఫిరోజ్‌తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

## పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మల్లేశ్వర్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని పూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. నేడు కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో ఏర్పాటు చేసిన ఓటర్ల అవగాహనా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం 18 ఏళ్లు నిండిన జాతీయ పౌరులకు కుల, మత, లింగ, ప్రాంత, ధనిక, పేద వివక్ష లేకుండా అక్షరాస్యులకు, నిరక్షరాశులకు సమానంగా సార్వత్రిక వయోజన ఓటు కల్పించింది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఉన్న వారు మాత్రమే రాజులు, రాణులు అని కొనియాడారు. ప్రాథమిక బాధ్యతగా ప్రతి దేశ పౌరుడు ఓటు నమోదు చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఉంటుందని, రాజ్యాంగం కల్పించిన ఒక ఓటు అనే ఆయుధం విలువ తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ, అవినీతిని పారదోలే వజ్రాయుధం ఒక ఓటు మాత్రమేనని, ఓటు నమోదు పెరుగుతున్నప్పటికీ ఓటింగ్ శాతం పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ వంగల సుధాకర్, పాస్ నాయకులు డాక్టర్ కొట్టే భాస్కర్,డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,మోటె చిరంజీవి, విద్యార్థిని, విద్యార్థుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఓటే వజ్రాయుధం...

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ఓటే వజ్రాయుధమని శివ్వంపేట తహశీల్దార్ కమలాద్రి అన్నారు. శనివారం జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా శివ్వంపేటలో విధ్యార్థులతో కలసి భారీ ర్యాలీ తీశారు. ఈ సంధ్భంగా అధికారులు మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన ప్రతీఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఓటు హక్కు ఉన్న ప్రతీ ఒక్కరు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, ఎస్సై మధుకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఆర్థికసాయం చేసిన నవీన్‌గుప్తా

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండలంలోని బొజ్యతండాలో గుండెపోటుతో మృతిచెందిన జెమిని కుటుంబాన్ని శనివారం శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతినవీన్‌గుప్తా పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం చేశారు. కుటుంబానికి తనవంతు సహకారం ఉంటుందని భరోసానిచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఉత్తమ రైతులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**మండలంలోనిఉత్తమ మిర్చి రైతు సబ్బాని బాపును యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.శనివారం మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో సబ్బాని బాపు మిర్చి తోటలో కంపెనీ రిజినల్ మేనేజర్ రామారావు,డిస్ట్రిబ్యూటర్ కట్కం అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు క్షేత్ర ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతలును అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన రకం స్పైస్ వెజ్ కంపెనీ వారి రాడార్ 41 మిర్చి పంట వేసి అధిక దిగుబడిని సాధించడం వెనుక రైతుల ప్రత్యేక కష్టం ఉందని దేశానికి రైతు వెన్నెముక అన్నారు. రైతు కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని ఈ సందర్భంగా రతైలకు మంచి కంపనీ విత్తనాలను పరిచయం చేసి రైతు అధిక లాభాలను పొందేలా ప్రోత్సహిస్తున్న కంపెనీ మేనేజర్ రామారావు,డిస్ట్రిబ్యూటర్ కట్కం అశోక్‌లను అభినందించారు. అనంతరం డిస్ట్రిబ్యూటర్ కట్కం అశోక్ మాట్లాడుతూ స్పైస్ వెజ్ కంపెనీ వారి రాడార్ 41 తో అధిక దిగుబడి లాభాలు పొంద వచ్చని రైతు బాపు నిరూపించారని అన్నారు.రైతులు మంచి కంపెనీ విత్తనాలను ఎంపిక చేసుకుని పంట సాగు చేయాలని రాబోవు రోజుల్లో రైతులు స్పైస్ వెజ్ కంపెనీ వారి రాడార్ సాగు చేసే దిశగా ముందుకు వచ్చి అధిక లాభాలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,రైతులు,కంపెనీ ఫీల్డ్ అధికారి మోతె సాంబయ్య,రత్నాకర్ రెడ్డి, జ్యోతిఅగ్రిమాల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించాలి

### ఎంపి రఘునందన్ రావు ని కలిసిన బంజారా సేవాలాల్ సంగ్ నాయకులు

**ప్రజాపక్షం/టేక్మాల్ :**మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను శనివారం బంజారా సేవాలాల్ సంగ్ మెదక్ జిల్లా నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న 286వ జయంతి రోజు సెలవు ప్రకటించాలని త్వరలో జరిగే పార్లమెంట్ సమావేశంలో ఫిబ్రవరి 15న సెలవు ప్రకటించాలని తన గళాన్ని పార్లమెంట్ లో విప్పాలని యావత్ భారత దేశంలో ఉన్నటువంటి 15 కోట్ల మంది బంజారాల తరపున మీరు మాట్లాడి వారి ఆరాధ్య దైవం అయినటువంటి సేవలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నా దేశవ్యాప్తంగా సెలవు దినం ప్రకటించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రమేష్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్, రాజు నాయక్, సుభాష్, జాదవ్, రెడ్యా నాయక్, మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ప్రజాపక్షం/నర్సాపూర:** నర్సాపూర్ 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నర్సాపూర్ పట్టణంలో ఆర్డిఓ మైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులచే పట్టణంలో పలు వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు విధిగా ఓటర్ నమోదు చేసుకోవాలని అలాగే ప్రతి వాలంటీర్ ఓటర్ నమోదు ప్రక్రియపై ప్రజలను చైతన్యం చేయాలని ఓటు హక్కు పొందిన ప్రతి యువత తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తాత్కాలిక ప్రయోజనాలకు విలువైన ఓటును అమ్ముకోకూడదని ఐదు సంవత్సరాలు పాలించే ప్రజా నాయకులను పనిచేసే నాయకులను ఎన్నుకోవడానికి ఓటు హక్కు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, ఎస్ఐ లింగం, ఆర్ఐ మమ్మ ద్ ఫైజల్, నాయకులు మాచునూరి రాజు యాదవ్, శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**ప్రజాపక్షం/గజ్వేల్:**కార్యకర్తల కష్ట సుఖాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు భాగస్వాములవడంతో పాటు అండగా ఉంటుందని, ఇందుకోసం పార్టీ అధినేత కేసిఆర్ ముందు చూపుతో ప్రతి ఒక్కరికి రూ.2 లక్షల భీమా చేయించినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. శనివారం వర్గల్ మండలం మినాజీపేటలో మృతుడు నీల యాదగిరి కుటుంబ సభ్యులకు భీమా చెక్కును అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుదా ఘాతంతో మృతి చెందిన నీల యాదగిరి కుటుంబ సభ్యులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిఆర్ఎస్ ముందుండగా, భవిష్యత్తులో అధికారం చేపట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల జనులకు, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు వర్తింపజేయగా, ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ కేవలం తమ పార్టీ కార్యకర్తలకే కేటాయిస్తున్నట్లు చెప్పారు.మండల పార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు దేవగనిక నాగరాజు,సీనియర్‌నాయకులుతదితరులుపాల్గొన్నారు.

## ఐదేళ్లలో అందరి సహకారం మరువనిది

### వీడ్కోలు అభినందన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :**మెదక్ మున్సిపల్ పాలకవర్గం ఐదేళ్ల పాలనలో అందరి సహకారం మరువనిదని,కౌన్సిలర్లు,అధికారుల సమన్వయంతో పట్టణ అభివృద్ధికి కృషి చేశామని,ప్రజల కు మంచి పరిపాలన అందించామని వీడ్కోలు అ భినందన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ స్పష్టం చేశారు. మెదక్ పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు అభినందన సమావేశం మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ అధ్యక్షతన, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డిలతో కలి సి నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృ ద్ధి సాధ్యమని, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని తెలిపారు. రెండు సంవత్సరాలు మహమ్మారి కరోనా వ ల్ల మెదక్ పట్టణ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. క రోనాతో కోలుకోలేని దెబ్బ తగిలిందని, ఆర్థిక మాంద్యం తో పాటు ప్రతి అం౦శపై దాని ప్రభావం ఉందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులకు గెలుపు ఓటములు సహజమని, అందరూ ప్రజాక్షేత్రంలో ఉండాలని కౌన్సిలర్లకు సూచించారు. అంతకుముందు మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ, మెదక్ ప్రజలకు చివరి శ్వాస వరకు పని చేస్తానని, ప్రజల సేవాను భారంగా కా కుండా బాధ్యత చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో ఐదేళ్ల పరిపాలనపై స్థానిక కౌన్సిలర్లు తమ మ నోభావాలను పంచుకున్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కిషోర్, వేదవతి, విశ్వం,ఆంజనేయులు, రాగి వ నజ,కళ్యాణి, బట్టి లలిత,రుక్మిణి కృష్ణ, దొంతి లక్ష్మి, కృ ష్ణారెడ్డి, జయరాజు, రాజలింగం, పాల్గొన్నారు.

## బాణాపురం బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జిని ఏర్పాటుచేయాలి



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని హైధరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్‌పాస్ బ్రిడ్జిని వెంటనే ఏర్పాటుచేయాలని కోరుతూ సీపీఎం పార్టి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారం రెండవ రోజుకు చేరగా మాజీ ఎమ్మెల్యే, సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని కావున వెంటనే ప్రభుత్వం అండర్‌పాస్ బ్రిడ్జిని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, జిల్లా కమిటి సభ్యులు గోపి, సుంచు విజేందర్, తదితరులు పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్న వారిలో లక్ష్మి , స్వప్న, మానస, విజయ, అరుణ, సుమన్, తదితరులున్నారు.

## పిల్లల భద్రత-తల్లిదండ్రుల బాధ్యత



**ప్రజాపక్షం/నిజాంపేట్:** పిల్లలు భద్రంగా ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులది అని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంలో డిఇఓ రాధా కిషన్ తెలియజేశారు. ఈ సమావేశంలో అమ్మాయిలు అబ్బాయిలతో, అబ్బాయిలు అమ్మాయిలతో సురక్షితంగా ఏ విధంగా నడుచుకోవాలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని డీఈవో తెలియజేశారు. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రుల ముందు డిఇఓ ముందు ప్రదర్శింపజేయడం జరిగింది. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డిఇవో అభినందించారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సుదర్శన మూర్తి, ప్రధానోపాధ్యాయులు పద్మా రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ ఇందిర, మండల మాజీ కోఆప్షన్ నెంబర్ గౌస్, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ తల్లిదండ్రులు రాజు, శంకర్, వెంకటస్వామి, లయ, స్రవంతి, యమున, రాధ, హమీద, ఫరీదా తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లాదుర్గం మండల కేంద్రంలో అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం తహాసిల్దార్ మల్లయ్య ఆధ్వర్యంలో జూనియర్ కాలేజీ నుండి బస్టాండ్ వరకు విద్యార్థుల చే భారీ ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్దుర్తి పాఠశాలలో శనివారం రోజు విద్యార్థులకు ఓటర్ దినోత్సవం పైన అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు బి.సాంబయ్య తెలియజేశారు. వి ద్యార్థులచే మాకు పోలింగ్ నిర్వహించి నిజమైన పోలింగ్ ఏ వి ధంగా ఉంటుందో తెలియజేయడం జరిగింది. ప్రతి సంవత్సరము ఇదే రోజు అనగా జనవరి 25వ తారీఖున జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించుకుంటాము. ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలకు విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఎన్నికల కమిషన్ సంవత్సరము నిర్వహిస్తూ ఉంటుంది. 18 సం నిండిన ప్రతి వ్యక్తి ఓటర్గా నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.